స్పామ్ కాల్స్, మెసేజ్‌లకు చెక్

న్యూఢిల్లీ, నవంబర్ 26: పనిలో ఉన్నప్పుడో.. ప్రయాణం చేస్తున్నప్పుడో.. లేక విశ్రాంతి తీసుకుంటున్నప్పుడో కొంపలు మునిగిపోతున్నట్టు కాల్స్ వస్తూంటాయి. తీరా ఫోన్ ఎత్తి మాట్లాడితే.. అక్కడ ఆ ప్లాట్, ఇక్కడ ఈ క్రెడిట్ కార్డ్ ఆఫర్ అంటూ రకరకాల అడ్వర్టైజ్‌మెంట్లు. ఇక ఇన్‌బాక్స్ నిండిపోయేలా ఎస్ఎంఎస్‌ల సంగతి సరేసరి. ఆ ఫోన్ కాల్స్‌ను ఎత్తలేక, ఈ మెసేజ్‌లను డిలీట్ చేయలేక మొబైల్ ఫోన్ యూజర్లు సతమతమైపోతున్నారంటే అతిశయోక్తి కాదు. మన లో చాలామందిదీ ఇదే పరిస్థితి.

ఇదీ సంగతి..

అవాంఛిత మొబైల్ ఫోన్ కాల్స్, ఎస్ఎంఎస్‌లు ఇటీవలి కాలంలో బాగా పెరిగిపోయాయి. అయితే కొత్తగా వస్తున్న కృత్రిమ మేధస్సు (ఏఐ), మెషీన్ లెర్నింగ్‌లు ఈ సమస్య నుంచి మనల్ని బయటపడేస్తాయనుకుంటే పొరబాటే. ఎందుకంటే సైబర్ క్రిమినల్స్ ఈ టెక్నాలజీలనే వాడుతున్నారిప్పుడు. రోబోకాల్ వంటి టెక్నిక్స్‌ను ఉపయోగించి మొబైల్ ఫోన్ యూజర్లకు స్పామ్ కాల్స్, ఎస్ఎంఎస్‌లను చేస్తున్నారు మరి.

ఏం చేయాలి?

నిజానికి గత కొన్నేండ్లుగా టెలికం రెగ్యులేటర్ ట్రాయ్.. మొబైల్ ఫోన్ వినియోగదారులను ఎంతగానో విసిగిస్తున్న ఈ అవాంఛిత కాల్స్, మెసేజ్‌లకు అడ్డుకట్ట వేయాలని తీవ్రంగానే శ్రమిస్తున్నది. ఈ క్రమంలో వచ్చినదే 'డు నాట్ డిస్టర్బ్ (డీఎన్‌డీ)' సదుపాయం. మీ మొబైల్ నెంబర్‌కు డీఎన్‌డీని యాక్టివేట్ చేయడం ద్వారా స్పామ్ కాల్స్, మెసేజ్‌ల సమస్య నుంచి బయటపడవచ్చు. అయితే కొన్ని మొబైల్ ఫోన్స్‌లో మెసేజ్ యాప్‌లోనే వద్దనుకున్న మెసేజ్‌ను మార్క్‌చేసి వాటిని ఆపేసుకోవచ్చు.

డీఎన్‌డీ యాక్టివేట్ ఎలా?

ఎయిర్‌టెల్ కస్టమర్లు

- ఎయిర్‌టెల్ డీఎన్‌డీ వెబ్‌సైట్‌కు వెళ్లాలి.
- కిందనున్న రెడ్ కలర్ సెక్షన్‌లో 'క్లిక్ హియర్'పై క్లిక్ చేయాలి.
- అక్కడ తెరుచుకునే బాక్స్‌లో మీ మొబైల్ నెంబర్‌ను టైప్ చేయాలి.
- వచ్చే ఓటీపీతో కొత్త స్క్రీన్‌లోకి వెళ్లి 'స్టాప్ ఆల్'ను ఎంచుకోవాలి. లేదా 1909కు 'START 0' అని మెసేజ్ పెట్టినా డీఎన్‌డీ అవుతుంది.

జియో కస్టమర్లు

- మైజియో యాప్‌కు వెళ్లాలి.
- అక్కడ మోర్ ఆప్షన్‌ను ఎంచుకోవాలి.
- ఆ తర్వాత 'డు నాట్ డిస్టర్బ్'పై క్లిక్ చేయాలి.
- 'సెట్ ప్రిఫరెన్స్'ను ఎంచుకోవాలి.
- పుల్లి బ్లాక్డ్‌ను ఎంచుకొంటే అన్నీ ఆగిపోతాయి.
- అయితే బ్యాంక్ లావాదేవీ సంబంధిత మెసేజ్‌లు, ప్రభుత్వ ఏజెన్సీల సందేశాలు ఆగవు.

వీఐ కస్టమర్లు

- మైవీఐ.ఇన్/డీఎన్‌డీ వెబ్‌సైట్‌కు వెళ్లాలి.
- అక్కడ మీ మొబైల్ నెంబర్‌ను ఎంటర్ చేయాలి. సెండ్ ఓటీపీపై క్లిక్ చేయాలి.
- ఓటీపీని ఎంటర్ చేసి వెరిపైపై క్లిక్ చేయాలి.
- ఫుల్, పార్షియల్ డీఎన్‌డీ లేదా బ్లాక్ ప్రమోషన్స్‌లో ఏదో ఒకదాన్ని ఎంచుకోవచ్చు.



భారీగా తగ్గిన బంగారం ధర

2 రోజుల్లో తులం రూ.2,400 డౌన్ • హైదరాబాద్‌లో రూ.77,240

హైదరాబాద్/న్యూఢిల్లీ, నవంబర్ 26: దేశీయ మార్కెట్‌లో బంగారం ధరలు మళ్లీ తగ్గుముఖం పడుతున్నాయి. ఆ మధ్య ఆల్ టైమ్ హై రికార్డులతో హోరెత్తించినా.. ఆ తర్వాత వరుసగా క్షీణించాయి. కానీ తిరిగి పరుగులు పెట్టిన గోల్డ్ రేట్లు.. ఇప్పుడు పతనం దిశగా సాగుతున్నాయి. ఈ క్రమంలోనే మంగళవారం హైదరాబాద్‌లో తులం 24 క్యారెట్ బంగారం ధర ఏకంగా రూ.1,310 పడిపోయింది. రూ.77,240 వద్ద స్థిరపడింది. సోమవారం కూడా రూ.1,090 కోల్పోయిన విషయం తెలిసిందే. ఇక 22 క్యారెట్ రేటు ఈ ఒక్కరోజే రూ.1,200 తగ్గి 10 గ్రాములు రూ.70,800 వద్ద నిలిచింది. అంతకుముందు రోజు రూ.1,000 పడిపోయింది. దేశ రాజధాని ఢిల్లీలో తులం పసిడి విలువ రూ.1,250 క్షీణించి రూ.78,150 పలుకుతున్నది. సోమవారం రూ.1,000 తగ్గిన సంగతి విదితమే. అలాగే కిలో వెండి ధర రూ.1,100 తగ్గి రూ.90,600లుగా ఉన్నది. మునుపటి రోజు రూ.1,600 పడిపోయింది. కరెన్సీ మార్కెట్‌లో డాలర్ బలోపేతం.. గ్లోబల్ గోల్డ్ మార్కెట్‌ను షేక్ చేస్తున్నది.

శశి రుయా కన్నుమూత

న్యూఢిల్లీ, నవంబర్ 26: బహుళ వ్యాపార, పారిశ్రామిక రంగ సంస్థ ఎస్సార్ గ్రూప్ వ్యవస్థాపకుల్లో ఒకరైన శశికాంత్ రుయా కన్నుమూశారు. ఆయన వయసు 80 ఏండ్లు. అనారోగ్య సమస్యలతో సోమవారం అర్ధరాత్రి ముంబైలో మరణించినట్టు రుయా కుటుంబం ఓ ప్రకటనలో మంగళవారం తెలియజేసింది. తన సోదరుడు రవి రుయాతో కలిసి 1969లో ఎస్సార్‌ను శశి రుయా ప్రారంభించారు.

ఓలా ఎలక్ట్రిక్ మంగళవారం గిగ్, గిగ్‌ప్లస్ పేరిట కమర్షియల్ స్కూటర్లను తెచ్చింది. ఎక్స్‌షోరూం ధరల శ్రేణి రూ.39,999-49,999. సింగిల్ చార్జింగ్‌పై 112 కిమీ దాకా వెళ్లగలవు. ఎస్1 జెడ్, జెడ్‌ప్లస్ మోడళ్లనూ అవిష్కరించింది. ధరల శ్రేణి రూ.59,999-64,999.

బయోసిమిలర్స్ ఉత్పత్తిలో

తెలంగాణ భేష్

మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, నవంబర్ 26 (నమస్తే తెలంగాణ): టీకాలు, జనరిక్ ఔషధాల తోపాటు క్యాన్సర్, ఇతర సంక్లిష్ట వ్యాధుల నివారణకు అవసరమైన బయోసిమిలర్స్ ఉత్పత్తిలో ప్రపంచ గమ్యస్థానంగా తెలంగాణ వృద్ధి చెందిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. లైఫ్ సైన్సెస్ రంగంలో మరింత ముందడుగు వేసే దిశగా ప్రస్థానం కొనసాగుతోందని తెలిపారు. మంగళవారం మాదాపూర్‌లోని ఓ హోటల్‌లో ఇండో-బెల్జియం లైఫ్ సైన్సెస్ సదస్సును ప్రారంభించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా 33% వ్యాక్సిన్లు, జనరిక్ ఔషధాలు తెలంగాణ నుంచే సరఫరా అవుతున్నాయన్నారు. కొత్త అవకాశాలతో బెల్జియం కంపెనీలకు ఆహ్వానం పలుకుతున్నామని చెప్పారు. కాగా, వచ్చే ఏడాది ఫిబ్రవరి 24-26 మధ్య హైదరాబాద్‌లో జరగనున్న బయో ఏషియా సదస్సులో ఇక్కడికి వచ్చిన ప్రముఖులంతా పాల్గొనాలని కోరారు. ఈ సదస్సుకు బెల్జియం రాయబారి డిడియర్ వాండర్హాసెల్ట్, డాక్టర్ రెడ్డీస్ ఎండీ జీ.వీ ప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

అదానీకి రేటింగ్స్ దెబ్బ

అమెరికా కేసు నేపథ్యంలో ఏడు సంస్థలకు మూడీస్ నెగెటివ్ ఔట్‌లుక్

పలు అదానీ బాండ్లను ప్రతికూలంలో పెట్టిన ఫిచ్

న్యూఢిల్లీ, నవంబర్ 26: అమెరికా లంచం కేసులో గౌతమ్ అదానీ ఇరుక్కోవడం.. అదానీ గ్రూప్‌నకు రకరకాల సమస్యల్ని తెచ్చిపెడుతున్నది. ఇప్పటికే ఆయా కంపెనీల షేర్ల విలువ దేశీయ స్టాక్ మార్కెట్‌లో పడిపోతుండగా, విదేశీ మదుపరులు పెట్టుబడులకు దూరం జరుగుతున్నారు. తాజాగా ప్రముఖ గ్లోబల్ రేటింగ్ ఏజెన్సీలైన మూడీస్, ఫిచ్‌ల సెగ కూడా అదానీకి తగిలింది. అదానీ గ్రూప్‌లోని ఏడు సంస్థల రేటింగ్ ఔట్‌లుక్‌ను 'స్టేబుల్' నుంచి 'నెగెటివ్'లోకి దిగజార్చినట్టు మంగళవారం మూడీస్ ప్రకటించింది. వీటిలో అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ లిమిటెడ్, రెండు అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ విభాగాలు, అదానీ ట్రాన్స్‌మిషన్ స్టెప్ వన్ లిమిటెడ్, అదానీ ట్రాన్స్‌పోర్టేషన్ రెస్ట్రిక్టెడ్ గ్రూప్ 1, అదానీ ఎలక్ట్రిసిటీ ముంబై లిమిటెడ్, అదానీ ఇంటర్నేషనల్ కంటైనర్ టెర్మినల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలున్నాయి. మరోవైపు అదానీ ఎనర్జీ, అదానీ ఎలక్ట్రిసిటీ ముంబై బాండ్లను నెగెటివ్ మోడ్‌లో పెట్టి నట్టు ఫిచ్ రేటింగ్స్ స్పష్టం చేసింది. దీంతో ఆయా సంస్థల్లోకి పెట్టుబడులు, బాండ్ల క్రయవిక్రయాలు రిస్క్‌లో పడ్డట్టైంది.

టోటల్‌ఎనర్జీస్‌పై..

ఫ్రాన్స్‌కు చెందిన ఇంధన దిగ్గజం టోటల్‌ఎనర్జీస్.. అదానీ గ్రూప్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టబోమంటూ చేసిన ప్రకటనపై గ్రూప్ సంస్థ స్పందించింది. మా కార్యకలాపాలపై ఈ నిర్ణయం ఏ రకమైన ప్రభావం చూపబోదంటూ అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ పేర్కొన్నది.

నష్టాల్లో స్టాక్స్

మంగళవారం స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌లో వివిధ అదానీ గ్రూప్ సంస్థల షేర్ల విలువ గరిష్ఠంగా 7 శాతానికిపైగా పడిపోయింది. బీఎస్ఈలో అదానీ గ్రీన్ ఎనర్జీ 7.05 శాతం, అదానీ ఎంటర్‌ప్రైజెస్ 4.78 శాతం, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ 3.79 శాతం, అదానీ టోటల్ గ్యాస్ 3.50 శాతం, అదానీ పోర్ట్స్ 3.23 శాతం, అదానీ విల్మర్ 2.44 శాతం, అంబుజా సిమెంట్స్ 2.30 శాతం, అదానీ పవర్ 2.04 శాతం, సంఘీ ఇండస్ట్రీస్ 1.91 శాతం, ఏసీసీ 1.37 శాతం, ఎన్‌టీపీసీ 0.09 శాతం మేరకు దిగజారాయి. ఇక బీఎస్ఈ ప్రధాన సూచీ సెన్సెక్స్ 105.79 పాయింట్లు క్షీణించి 80,004.06 వద్ద, ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 27.41 పాయింట్లు కోల్పోయి 24,194.50 వద్ద నిలిచాయి.

సోలార్ విద్యుత్ వినియోగానికి కసరత్తు

- బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ వ్యవస్థ ఏర్పాటుకు సన్నాహాలు
- మందమర్రిలో పైలెట్ ప్రాజెక్టుగా మెగా ప్లాంట్
- సింగరేణి సీఎండీ బలరాం వెల్లడి

మందమర్రి/శ్రీరాంపూర్, నవంబర్ 26 : సోలార్ విద్యుత్ సద్వినియోగానికి సింగరేణి యాజమాన్యం కసరత్తు మొదలు పెట్టింది. సోలార్ విద్యుత్‌ను నిలువ ఉంచేందుకు బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు సింగరేణి సీఅండ్ ఎండీ ఎన్ బల రాం మంగళవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. మందమర్రి ఏరియాలోని సోలార్ ప్లాంట్ లో పగటి పూట ఉత్పత్తి జరిగి.. వినియోగం తర్వాత మిగిలి ఉన్న సోలార్ విద్యుత్‌ను వృథా పోనియకుండా బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టంను పైలెట్ ప్రాజెక్టుగా మందమర్రిలో ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఏరియాలోని 28 మెగా వాట్ల సోలార్ ప్లాంట్‌లో పైటెట్ ప్రాజెక్టుగా ఏర్పాటు చేయనున్న ఒక మెగావాట్ ఎనర్జీ స్టోరేజీ పద్ధతి వల్ల నెలకు 13 లక్షల విలువైన సోలార్ విద్యుత్ సద్వినియోగం కానుందన్నారు. పైలెట్ ప్రాజెక్ట్ విజయవంతమైతే మరో రెండు మెగా వాట్ల సామర్థ్యం గల స్టోరేజీ సిస్టంను ఇక్కడ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మందమర్రిలో 2021లో ఏర్పాటు చేసిన 28 మెగావాట్ల సోలార్ ప్లాంట్‌ను ఇన్‌హౌస్ క్యాప్టివ్ ప్లాంట్‌గా పేర్కొనడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ ప్లాంట్ ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను మంద మర్రి, శ్రీ రాంపూర్ ఏరియాల్లో 11 భూగర్భ గనులు, 4 ఓపెన్ కాస్ట్ గనులు, పారిశ్రామిక అవసరాలకు వినియోగిస్తున్నామని ఆయన తెలిపారు. బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ వ్యవస్థ ద్వారా ఏడాదికి 1.6 కోట్ల విలువైన సోలార్ విద్యుత్ సద్వినియోగం అవుతుందని తెలిపారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

కన్నెపల్లి, నవంబర్ 26 : మండలంలో మంగళవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. టేకులపల్లిలో జీపీ భవనం, కాజిపల్లెలో బీటీ రోడ్డు, వీగాంలో సీసీ రోడ్డు, మండల కేంద్రంలో అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. సీనియర్ నాయకుడు మాధవరపు నర్సింగరావు, మండలాధ్యక్షుడు రామాంజనేయ, భీమిని మండలాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ఎంపీడీవో గంగామోహన్ పాల్గొన్నారు.

బెల్లంపల్లి, నవంబర్ 26 : తాళ్లగురిజాలలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను, పాత బెల్లంపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే ప్రారంభించారు. మాజీ జడ్పీటీసీ కారుకూరి రాంచందర్, నాయకులు పాల్గొన్నారు. అలాగే బెల్లంపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటశాలను పరిశీలించారు. ప్రిన్సిపాల్ శ్రీధర్, పీఈటీలు అల్లూరి వామన్, ముచ్చకుర్తి రాజశేఖర్ ఉపాధ్యాయులు ఉన్నారు.

కాసిపేట, నవంబర్ 26 : బెల్లంపల్లి మండలం సోమగూడెంలో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కారుకూరి రాంచందర్, బెల్లంపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ మత్తమర్రి సూరిబాబు, సంగతి సత్యనారాయణ, ముత్తె భూమయ్య, గోమాస భీమయ్య, పొన్నాల కనక రాజు, పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

జన్నారం, నవంబర్ 26 : మండలంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తానని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. పొనకల్ సీసీ రోడ్డు, లోతొర్రెలో అంగన్‌వాడీ భవనం, మురిమడుగులో పౌల్ట్రీ షెడ్ల నిర్మాణానికి భూమి పూజచేశారు. అధ్యక్షుడు ముజాఫర్ అలీఖాన్, మేకల మాణిక్యం, నాయకులు ఏనుగు శుభాష్‌రెడ్డి, ఎం రాజశేఖర్, కంటెం శంకర్, సయ్యద్ ఇసాక్, మచ్చ శంకరయ్య, లక్ష్మీనారాయణ, ఇందయ్య, రమేశ్, ప్రవీన్, సతీశ్ పాల్గొన్నారు.

లక్షెట్టిపేట, నవంబర్ 26 : ఎల్కారం పంచాయతీ భవనం, సూరారంలో జీపీ భవన ప్రహరీ, అంకత్‌పల్లిలో సీసీ రోడ్లు నిర్మాణానికి మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రేమ్‌చంద్ మంగళవారం భూమిపూజ చేశారు. అలాగే గ్రామాల్లో పశువుల షెడ్లు, పౌల్ట్రీషెడ్లు, కమ్యూనిటీ సోకేఫిట్స్‌కు భూమి పూజ చేశారు. ఎంపీడీవో సరోజ, ఎంపీవో శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆరీఫ్, ఏపీవో వేణు, నాయకులు నాయకులు పింగిళి రమేశ్, గడ్డం త్రిమూర్తి, ముత్తె సుధాకర్, కందుల మోహన్, బొప్ప సుమన్, అక్కల వెంకటేశ్వర్లు, అనవేణి బాను, పోచ్ కుమార్, మల్లికార్జున్, పోచమల్లు తదితరులు పాల్గొన్నారు.

జైపూర్, నవంబర్ 26 : మండలంలోని వివిధ గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు, సీసీ రోడ్లు, ఇంకుడు గుంతలు, తదితర అభివృద్ధి పనులకు మండల ప్రత్యేకాధికారి, జడ్పీసీఈవో గణపతి భూమిపూజ చేశారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద రాజ్యాంగ పీఠిక చదివి వినిపించి, రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. మండలకేంద్రంలో స్థానిక నాయకులతో కలిసి ర్యాలీ తీశారు. ఎంపీడీవో సత్య నారాయణ, ఎంపీవో బాపు, ఏపీవో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సిర్పూర్(యూ), నవంబర్ 26 : మండలంలోని రాఘపూర్, భీముగూడ, పుల్లారలో బావి, రోడ్డు నిర్మాణ పనులను జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్ ప్రారంభించారు.

కెరమెరి, నవంబర్ 26 : ఇందాపూర్‌లో జీపీ భవనంతో పాటు పలు గ్రామాల్లో పశువుల షెడ్ల నిర్మాణానికి ఎంపీడీవో మహ్మద్ అష్ఫుద్‌పాషా భూమి పూజ చేశారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మునీర్ అహ్మద్, ఏపీవో మల్లయ్య, నాయకులు కుసుంరావ్, అంబారావ్, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

తాండూర్, నవంబర్ 26 : మండలంలోని చౌటపల్లిలో అంగన్‌వాడీ కేంద్ర భవనం, సీసీ రోడ్డు, నర్సాపూర్‌లో సీసీ రోడ్డు, జీపీ భవనం, తాండూర్ పంచాయతీ పరిధిలో పరిధిలో సీసీ రోడ్లు, కొత్తగుడిసెలు కాలనీలో స్కూల్ ప్రహరీ నిర్మాణానికి అధికారులు భూమి పూజ నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి అంజయ్య, ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్, డీటీ ప్రసాద్, ఎంపీవో అనిల్‌కుమార్, ఎంఈవో మల్లేశం, నాయకులు పాల్గొన్నారు.

సౌకర్యాలు కల్పించాలి

రెబ్బెన, నవంబర్ 26 : బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి శ్రీ భీమన్న క్రీడమైదానంలో క్రీడాకారుల కోసం అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ఏరియా జీఎం శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. మైదానాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. క్రికెట్ పిచ్ పనులు పరిశీలించి, పలు సలహాలు, సూచనలు చేశారు. డిసెంబర్‌లో జరిగే కంపెనీస్థాయి క్రికెట్ పోటీలకు సర్వాంగ సుందరంగా తిర్చిదిద్దాలని సూచించారు. ఆయన వెంట ఏరియా ఎస్‌పోటూ జీఎం రాజమల్లు, ఏరియా ఇంజినీర్ భీంరావ్‌జాడే, సివిల్(ఎస్ఈ) మదీనా బాషా, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, సీనియర్ పీవో ప్రశాంత్, స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ కిరణ్‌బాబు, జనరల్ కెప్టెన్ చంద్రకుమార్ పాల్గొన్నారు.

పనులను అడ్డుకుంటున్న ఆదివాసీ సంఘాల నాయకులు

ఓరియంట్ కంపెనీ పనులను అడ్డుకున్న ఆదివాసీలు

కాసిపేట, నవంబర్ 26 : రొట్టెపల్లి ఏజెన్సీ గ్రామ పంచాయతీలోని గుట్ట ప్రాంతంలో ఓరియంట్ సిమెంట్ కంపెనీ చేపడుతున్న హద్దు రాళ్ల పనులను కుమ్రంభీం యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివాసీ నాయకులు మంగళవారం అడ్డుకున్నారు. ఎలాంటి అనుమతులు, గ్రామ సభ లేకుండా రొట్టెపల్లిలోని గుట్ట ప్రాంతాన్ని అటవీశాఖకు అప్పగించడాన్ని ఆదివాసీలు వ్యతిరేకించారు. దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ యాజమాన్యం దొంగ చాటున హద్దు రాళ్లను ఏర్పాటు చేయడంపై మండి పడ్డారు. గ్రామ సభ ఏర్పాటు చేసి ఆమోదం పొందాకే పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుమ్రం భీం యువజన సంఘం అధ్యక్షుడు పెంద్రం హన్మంతు, కోవ వినోద్, చిక్రం రాందాస్, సిడం తిరుపతి, చిక్రం లింగారావ్ పాల్గొన్నారు.

దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, నవంబర్ 26 : దివ్యాంగులు మనోధైర్యంతో అన్ని రంగాల్లో రాణించాలని కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా మహిళా, శిశు, వయోవృద్ధుల, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ గిరిజన క్రీడా పాఠశాలలో దివ్యాంగులకు నిర్వహించిన ఆటల పోటీలను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వారితో కలిసి సరదాగా కాసేపు క్యారమ్ బోర్డు ఆడారు. విజేతలకు డిసెంబర్ 3న నిర్వహించే అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో బహుమతులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్, జిల్లా గిరిజన క్రీడల అధికారి మీనారెడ్డి, గోళం వెంకటేశ్, అథ్లెటిక్ కోచ్ విద్యాసాగర్, ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి రవికుమార్, పీడీ గుండం లక్ష్మణ్, మహిళా సాధికారత, సఖి సిబ్బంది పాల్గొన్నారు.

కమిటీల ఎన్నిక

శ్రీరాంపూర్, నవంబర్ 26 : శ్రీరాంపూర్ ఏరియాలోని డిపార్ట్‌మెంట్‌లో మంగళవారం నిర్వహించిన బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం సమావేశంలో కేంద్ర నాయకులు ముస్కె సమ్మయ్య, బద్రి బుచ్చయ్య, మారుతి, వెంగళ కుమారస్వామి పాల్గొని నూతన కమిటీలను ఏర్పాటు చేశారు. ఏరియా స్టోర్ కన్వీనర్‌గా జీబీ సురేశ్, కో కన్వీనర్‌గా నీరటి లక్ష్మయ్య, డిస్పెన్సరీ కన్వీనర్‌గా గడ్డం శ్రీనివాస్, కో-కన్వీనర్‌గా కొల్లూరి తిరుపతి, సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్ కన్వీనర్‌గా ఏల్పుల కుమారస్వామి, కో కన్వీనర్‌గా కారుకూరి శ్రీనివాస్‌ను నియమించారు. నాయకులు మహేందర్, నరేశ్, విజయలక్ష్మి, మల్లికార్జున్, నాగేశ్వర్‌రావు, రమణ పాల్గొన్నారు.

ఎకో బ్రిడ్జి వద్ద పులి సంచారం

వాంకిడి, నవంబర్ 26 : మండలంలోని మహారాష్ట్ర సరిహద్దు వద్ద ఏకో వంతెన సమీపంలో మంగళవారం సాయంత్రం పులి కనిపించింది. వాహనదారులు పులిని వీడియోలు తీశారు. మూడు రోజులుగా వాంకిడి-మహారాష్ట్ర సరిహద్దులో పులి సంచరిస్తోంది. రెండు రోజుల క్రితం ఐదు పశువులపై దాడి చేసి గాయపరిచింది.

ఎకో వంతెన వద్ద సంచరిస్తున్న పులి

జాతీయ రహదారి పనులకు సహకరించాలి

కలెక్టర్ కుమార్ దీపక్, జైపూర్‌లో పర్యటన

జైపూర్, నవంబర్ 26 : వరంగల్, ఖమ్మం, విజయవాడ జాతీయ రహదారి-163 నిర్మాణానికి ప్రజలు సహకరించాలని మంచిర్యాల కలెక్టర్ కుమార్‌దీపక్ అన్నారు. మంగళవారం రొ మ్మిపూర్ వద్ద చేపడుతున్న జాతీయ రహదారి పనులను ఆర్డీవో శ్రీనివాస్‌తో కలిసి పరిశీలించారు. రసూ ల్‌పల్లిలో జాతీయ రహదారి ప్రారంభమై విజయవాడలో ముగుస్తుందని.. 334 కిలోమీటర్లమేర నిర్మాణం ఉంటుందని తెలిపారు. భూసేకరణ ప్రారంభమైందని, భూములు కోల్పోయిన నిర్వాసితులకు జాబితా ప్రకారం పరిహారం అందిస్తారని తెలిపారు. ఈ క్రమంలో చెట్లు, బోర్లు, పైప్ లైన్‌లు నష్టపోయిన వారు ఆలస్యం చేయకుండా దరఖాస్తు చేసుకోవాలన్నారు. అనంతరం కుందారంలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. కేంద్రాల్లో వసతులు కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో తహశీల్దార్ వనజారెడ్డి పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్‌దీపక్

కేంద్రం విధానాలను ప్రతిఘటిద్దాం

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, నవంబర్ 26 : కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్ అన్నారు. జాయింట్ ప్లాట్‌ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్, సంయుక్తా కిసాన్ మోర్చా సంయుక్తంగా ఇచ్చిన పిలుపు మేరకు జిల్లా పరిధిలోని వివిధ విభాగాల కాంట్రాక్ట్ కార్మికులు, కార్మిక, ప్రజా సంఘాల, నాయకులు మంగళవారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు. సీఐఐఎం న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి చాంద్ పాషా, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ నాయకులు గంగామని, పద్మ, స్వరూప సభ్యులు వెలిశాల కృష్ణమాచారి, నగేశ్, శారద, మాయ, రూప, సువర్ణ, సందూర్ షావ్, కైలాస్ పాల్గొన్నారు.

SUPER HIT... నేడే చూడండి

సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్‌టీసి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

ముల్లికార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రామకృష్ణ 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్ 11.15,6.00
రాజధాని - దిల్‌సుఖ్‌నగర్ 11.30,2.30,6.30,9.30
వెంకటరమణపద్మావతి ఎ/సి - కాచిగూడ 6.15
ఆరాధన - తార్నక 11.00,2.00,6.00,9.00
రంగ 70 ఎ/సి - జేడిమెట్ల 11.00,6.00
మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.45
ప్రసాద్ - ఎస్.డి.ఆర్.స్టార్స్ 11.55,5.35,10.45
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 10.15AM,11.05PM
PVR పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.05,11.05PM
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 1.35,7.35,10.40
PVR సిక్వెల్ మాల్ - కూకట్‌పల్లి 10.10,5.05,7.40,11.05
PVR గలేరియా ఎ/సి - పంజాగుట్ట 10.55,4.10
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 1.10,4.25PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 1.35,7.35,11.00
PVR ఫన్‌పవర్ ప్రైమ